
గురువారం 15 ఆగస్టు 2024 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



తెలుగువ్యక్తి అరుదైన ఘనత
ఐరాసలో భారత
రాయబారిగా పర్వతనేని హరీష్ 20



# స్టార్టప్ హబ్‌గా ఏపీ

- పౌర సేవలన్నీ ఒకే యాప్‌లో
- అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలి
- ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి
- ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ శాఖను ఏర్పాటు చేయాలి
- డ్రోన్ టెక్నాలజీ పార్కు ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించండి
- ఐటీ, ఎలక్ట్రానిక్స్-కమ్యునికేషన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- వివరాలు 2 లో..

హర్ ఘర్ తిరంగాలో భాగంగా..

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



- స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులకు నివాళులర్పించాలి
- జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య తెలుగువారు కావడం గర్వకారణం
- స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం
- గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు

3 లో

ప్రభుత్వ కార్యాలయాలపై

## 300 మెగావాట్ల సౌర విద్యుత్ ఫలకాలు

- ఎన్టీపీసీతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం
- ఎక్స్‌లో వెల్లడించిన సీఎం చంద్రబాబు

- వివరాలు 10 లో..

## రూ.5కే కడుపునింపే అన్న క్యాంటీన్ల పున:ప్రారంభం మహోన్నత కార్యక్రమం


- రూ.1 కోటి విరాళం అందించిన నారా భువనేశ్వరి

- వివరాలు 10 లో..

మొన్న ప్రజాదర్బార్‌లో విన్నపం...

## నిన్న సీఎం చేతులమీదుగా ప్రోత్సాహకం

- అమెరికా యూత్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్‌కు ఎంపికైన రాష్ట్ర బాలికలు
- ప్రతిభావంతులైన విద్యార్థినులకు మంత్రి లోకేష్ చేయూత
- లక్ష చొప్పున ఆర్థిక సాయం, ల్యాప్ ట్యాప్‌ల అందజేత



4 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



పవిత్రమైన పాత్రికేయ వృత్తికే కళంకం తెస్తున్నారంటూ కొన్ని మీడియా సంస్థలను టార్గెట్ చేస్తూ వైసీపీ నెంబర్ 2 విజయసాయి చేసిన బరితెగింపు ట్వీటు.. అతని అసలు స్వరూపాన్ని మరోసారి బహిర్గతం చేసేదే. విజయసాయినుంచి మెట్టనీతిని నేర్చుకునే స్థితిలో జర్నలిస్టులు లేరన్న విషయాన్ని ఆయన గ్రహించలేకపోవడం విడ్డూరం!

ఏంసెప్తివి ఏంసెప్తివి
విజయసాయి వార్తరీతి!
తనదాకా వచ్చినపుడె
గుర్తొచ్చిన మెట్టనీతి!?

జగన్మంట మెరుపునకూ
సాగిస్తిరి.. దాష్టీకం!
మరచితివా వైసీపీ....
పాలనలో భ్రష్టత్వం!!

వృత్తి.. ప్రవృత్తులకే
తెచ్చినావు పెద్ద మచ్చ!?
నిన్నగాక మొన్నెగదా
సాగినదీ.. కామ రచ్చ!!

పాత్రికేయ పవిత్రతా
నువ్వుచెప్పగ.. నేర్వాలా!
చిత్తకార్తె శునకాలూ
మొరగంగనె బెదరాలా!?

-మహాదేవ

గత ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా..

## కాలేజీల్లోనే ఉండిపోయిన సర్టిఫికెట్లు ఇప్పించండి

- వైకాపా నేతల అండతో 25 ఎకరాలు కబ్జా చేశారు
- నకిలీ డ్వాక్రా గ్రూపులతో అక్రమంగా రుణాలు పొందారు
- 26వ రోజు 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ
- సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ

- వివరాలు 5 లో..





స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్ దీపకాంతులతో మెరిసిపోతున్న రాష్ట్ర సచివాలయం

## కర్నూలు జిల్లాలో టీడీపీ నేత దారుణహత్య

ఖండించిన మంత్రులు లోకేష్, అనిత, బీసీ జనార్ధన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

8 లో

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు

## రాజకీయాలకతీతంగా కమిటీ

- జీవో విడుదల చేశామన్న మంత్రి లోకేష్
- జగన్ జమానాలో భ్రష్టుపట్టిన విద్యారంగం
- సమూల ప్రక్షాళనకు చిత్తశుద్ధితో చంద్రబాబు ప్రభుత్వం అడుగులు

10 లో

స్టోన్ క్రషర్ యజమానిపై

## విడదల రజిని దందా

ప్రజావినతుల కార్యక్రమంలో మంత్రి పార్థసారధికి ఫిర్యాదు

- వివరాలు 9 లో..




అన్న క్యాంటీన్ల కోసం

## కార్పస్ ఫండ్

- మంత్రి నారాయణ

10 లో

# రోగం.. ముదిరింది!!



- అక్కసు పైత్యంతో రగిలిపోతున్న జగన్
- రోత రాతలతో కూటమి సర్కారుపై విషం
- వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించింది వైసీపీనే..
- ఆ వైఫల్యాలను కూటమికి అంటగట్టే వైనం
- విషపత్రిక సాక్షిలో సర్కారుపై కట్టుకథలు
- వాస్తవాలను వక్రీకరిస్తూ 'ప్రయివేట్' కథనాలు
- ఖాళీల భర్తీని గాలికొదిలేసింది జగన్ సర్కారే
- నిర్వహణా వైఫల్యాలూ జగన్ జమానాలోనే...
- ఈ ధోరణి ప్రమాదమేనంటున్న రాష్ట్ర ప్రజలు
- నీలివార్తలను అసహ్యించుకుంటున్న వైనం

- వివరాలు 7 లో..

జగన్ భక్త ఐపీఎస్‌లకు

## డీజీపీ షాక్!

- వెయిటింగ్‌లో ఉన్నా రోజూ హెడ్ క్వార్టర్స్‌కు రావాల్సిందే
- అందుబాటులోలేని 16 మందికి మెమోలు

2 లో

జప్తులో భూమి అమ్మడం

## మీ అవినీతికి నిదర్శనం

జోగి రమేష్‌పై మంత్రి కొలుసు పార్థసారధి ధ్వజం

- వివరాలు 11 లో..

## మొన్న ప్రజాదర్బార్‌లో విన్నపం...


# నిన్న సీఎం చేతుల మీదుగా ప్రోత్సాహకం






- అమెరికా యూత్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్‌కు ఎంపికైన రాష్ట్ర బాలికలు
- ప్రతిభావంతులైన విద్యార్థినులకు మంత్రి లోకేష్ చేయూత
- లక్ష చొప్పున ఆర్థిక సాయం, ల్యాప్ ట్యాప్‌ల అందజేత

అమరావతి(చైతన్యరథం): ప్రతిభకు పేదరికం అడ్డు కారాదన్నది రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధాంతం. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజా దర్బార్ ద్వారా తమ వద్దకు వచ్చే ఎంతో మంది పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా అగ్రదేశం అమెరికాలో యూత్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్‌కు ఎంపికైన ఇద్దరు ప్రతిభావంతు లైన బాలికలకు లోకేష్ ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలిచారు. ఆ బాలికలిద్దరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా బుధవారం రూ.లక్ష ఆర్థిక సాయంతోపాటు ల్యాప్ ట్యాప్‌లను అందజేశారు. ఈడ్పుగల్లులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల ఐఐటీ, మెడికల్ అకాడమీలో జంగారెడ్డిగూడెంకు చెం దిన బందిల సూర్య తేజశ్రీ, రాజమండ్రికి చెందిన నత్తా ప్రదీప్తి ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అభివృద్ధి చెం దిన దేశాల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్ కోసం యూత్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్ కోసం వేలాది మంది పోటీపడగా, దేశవ్యాప్తంగా కేవలం 30మంది మాత్రమే ఎంపికయ్యారు. అందులో రాష్ట్రం తరపున తేజశ్రీ, ప్రదీప్తి ఎంపిక య్యారు. తేజశ్రీ మిచిగాన్ స్టేట్ హెూప్కిన్స్‌కు, ప్రదీప్తి కాలిఫోర్నియాలోని మెరిడియన్‌లో యూత్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారు. పేద కుటుంబానికి చెంది న తమ కుమార్తెకు ఆర్థికసాయం అందించాలని మంగ ళవారం ప్రజా దర్బార్‌లో తేజశ్రీ తల్లి వినతి పత్రం సమర్పించింది. విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ వారిద్దరినీ బుధవారం సెక్రటేరియట్‌కు పిలిపించి అభి నందనలు తెలిపారు.



ప్రోత్సాహకంగా ముఖ్య మంత్రి చంద్రబాబు చేతుల మీదుగా చెరో లక్ష రూపాయల ఆర్థికసాయం, ల్యాప్‌ట్యాప్‌లను అందించారు. యూత్ ఎక్స్ఛేంజి కార్యక్రమం ద్వారా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియ జేయాలని వారికి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తిచేశారు.

ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులు ఎక్కుడున్నా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సూర్య తేజశ్రీ, ప్రదీప్తి మాట్లాడుతూ... ఐఎఎస్ చదివి దేశానికి సేవలందించాలన్నది తమ లక్ష్యమని అన్నారు. విజనరీ లీడర్లు చంద్రబాబు,లోకేష్‌లను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యసాధన కోసం తాము ముందుకు సాగుతామని చెప్పారు. తమ ఆర్థిక పరిస్థితి గమనించి చేయూతనిచ్చిన మంత్రి లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.





### నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

**శాసనమండలి, అసెంబ్లీ, సచివాలయాల దగ్గర జెండా ఆవిష్కరణలు**

అమరావతి(చైతన్యరథం): భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం ఉదయం 8 గంటలకు రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద రాష్ట్ర శాసన మండలి అధ్యక్షుడు కొయ్యే మోషేన్‌రాజు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. 8.15 గంగలకు రాష్ట్ర శాసనసభ భవనం ముందు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జాతీ య జెండాను ఎగురవేస్తారు. రాష్ట్ర సచివాలయం మొదటి భవనం వద్ద 7.45 గంటలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. నేలపాడులోని హైకోర్టు వద్ద ఉదయం 10 గంటలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

## దేశభక్తిని పెంపొందించే

# 'హర్ ఘర్ తిరంగా'

- దేశ సమగ్రత పరిరక్షణ అందరి కర్తవ్యం
- ప్రజలకు సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి:ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'వేదికగా పోస్టు చేశారు. మహోజ్వల చరిత గల మన దేశసమగ్రతను కాపాడ టం అందరి కర్తవ్యమన్నారు. ప్రధాని నరేం ద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్ర మాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. 'ఇంటింటా జాతీయ జెండా' అనే ఈ కార్య క్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని తెలిపారు.

మరీ ముఖ్యంగా... మన తెలుగువారైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వ న్నెల జెండా ప్రతి ఇంటిపై రెపరెపలాడటం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణమని కొనియాడారు.

ప్రతి ఇల్లు, కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. జాతీయ జెండాను సోషల్‌మీడియా పేజీల్లో ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలన్నారు. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయని, స్ఫూర్తిని నింపుతాయని చంద్రబాబు పేర్కొ న్నారు. అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్స వ శుభాకాంక్షలు అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.



### సీఎం చంద్రబాబు ప్రజావేదిక రద్దు

- 16న పల్లా శ్రీనివాస్ అర్జీల స్వీకరణ
- 17న అందుబాటులో ఇద్దరు మంత్రులు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్ర, శనివారాల్లో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయ పర్యటన రద్దయింది. 16న శుక్రవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అర్జీలు స్వీకరిస్తారు. 17వ తేదీన శనివారం కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఈ మార్పును గమనించాలని కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు కోరారు.

### గత ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా..

# కాలేజీల్లోనే ఉండిపోయిన సర్టిఫికెట్లు ఇప్పించండి

- వైకాపా నేతల అండతో 25 ఎకరాలు కబ్జా చేశారు
- నకిలీ డ్వాక్రా గ్రూపులతో అక్రమంగా రుణాలు పొందారు
- 26వ రోజు 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ
- సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ



అమరావతి(చైతన్యరథం): ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న 'ప్రజాదర్బార్'కు వచ్చే విన్నపాలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సిబ్బందిని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో 26వ రోజు బుధవారం 'ప్రజాదర్బార్'కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ కష్టాలను విన్నవించారు. భూ ఆక్రమణ సమస్యలపై బాధితుల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తుండడంతో సంబంధితశాఖతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సిబ్బందికి మంత్రి లోకేష్ సూచించారు.

### కేంద్రమంత్రి లేఖను అందజేసిన పోస్టల్ అధికారులు

ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' 3.0 కార్యక్రమంలో భాగంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి పంపిన లేఖను, జాతీయ జెండాను మంత్రి నారా లోకేష్‌కు మంగళగిరి సబ్‌డివిజన్ పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ అర్.రాధాకృష్ణమూర్తి అందజేశారు. దీంతోపాటు ఆగస్ట్ 15న గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న మంత్రి నారా లోకేష్‌కు మంగళగిరి ఎమ్మార్వో ఆహ్వాన పత్రికను అందజేశారు.

### ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోండి

గత వైకాపా ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా తన డిప్లమో సర్టిఫికెట్లు నూజివీడు పాలిటెక్నిక్ కాలేజీలోనే ఉండిపోయాయని, ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చిల్లపల్లి జగదీష్ విజ్ఞప్తి చేశారు. పీజీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.వేణు విజ్ఞప్తిచేశారు. కాజ గ్రామంలో ఉన్న తన 20సెంట్ల వ్యవసాయ భూమిని అడంగల్, 1బీలో నమోదుచేయాలని మోదుగుల శేషుబాబు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని దుగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన వి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

### నకిలీ డ్వాక్రా గ్రూపులతో అక్రమంగా రుణాలు పొందారు

వైకాపా ప్రభుత్వహయాంలో రేపల్లెలో నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటుచేసి తమ పేర్లతో అక్రమ రుణాలు పొందిన ఆర్పీ షేక్ ముంతాజ్, అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళలు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. రుణాలు చెల్లించాలంటూ బ్యాంకు అధికారుల నోటీసులతోతాము భయాందోళనలకు గురవుతున్నామని,విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

### 25 ఎకరాల భూమి కబ్జా చేశారు

గత వైకాపా ప్రభుత్వ అండతో తన 25 ఎకరాల భూమిని కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని విజయనగరం జిల్లా చీపురుపల్లికి చెందిన సారిపాక నరసమాంబ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. గరివిడి మండలం నీలాద్రిపురం గ్రామ రెవెన్యు పరిధిలో తన భర్త నుంచి సంక్రమించిన 25ఎకరాల భూమిని వైకాపా నాయకుల అండతో ఆక్రమించారని,భర్త చనిపోయిన తాను ఒంటరిగా జీవనం సాగిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తమ భూములను రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడంతో పాటు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.



కృష్ణా జిల్లా గుడివాడలోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజీలో పీజీ అడ్మిషన్ల కల్పనకు చర్యలు తీసుకోవాలని కళాశాలకు చెందిన గ్రాడ్యుయేట్ విద్యార్థులు..మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాలేజీలో సిబ్బంది కొరత కారణంగా నేషనల్ కమిషన్ ఆఫ్ హోమియోపతి(ఎన్‌సీహెచ్) ఈ ఏడాది పీజీ అడ్మిషన్లను రద్దుచేసిందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర రాష్ట్రాల్లో పీజీ చదవడం ఖర్చుతో కూడుకున్నదని, మన ప్రాంతంలోని కాలేజీలోనే పీజీ అడ్మిషన్లు కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

తిరుమలలో నిర్వాసితులైనవారికి చిరువ్యాపారాలు చేసుకునేందుకు హాకర్ లైసెన్స్‌లు,షాపులు,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సుద్దల రాజుయాదవ్.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 10లక్షల మంది టూవీలర్స్ మెకానిక్‌ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ టూవీలర్స్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. కార్మికశాఖ ద్వారా గుర్తింపు కార్డులు మంజూరుతోపాటు టూవీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటుచేయాలని విన్నవించారు. కార్మికులకు ఆధునిక శిక్షణ,పనిముట్ల కొనుగోలుకు వడ్డీలేని ముద్రా రుణాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన తనకు జన్మదినం తేదీ తప్పుగా నమోదుచేసిన కారణంగా వెటర్నరీ కౌన్సిలింగ్‌లో అర్హత సాధించలేకపోయానని, తన సమస్యను పరిష్కరించాలని రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లికి చెందిన టి.జయనాగ మల్లీశ్వరి.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తనకు వైద్య సాయం అందించాలని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన గంజి రామకృష్ణ కోరారు. పరిశీలించి తగిన సాయం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పరిధిలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయాలని ప్రకాశం జిల్లా సీఎస్ పురానికి చెందిన దేవండ్ల తిరుపతయ్య.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఎలాంటి ఆధారం లేని తనకు రేషన్ కార్డుతో పాటు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని తిరుపతికి చెందిన 74 ఏళ్ళ జి.వైదర్బి అనే వృద్ధురాలు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

కర్నూలు జిల్లా ఉరుకుంద శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న తనను గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించిందని, తిరిగి పునరుద్ధరించాలని ఉరుకుందకు చెందిన ఆర్.నర్సింహులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థలో(సీఆర్డీయేఏ) పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆఫీస్ సబార్డినేట్, ఫెసిలిటేటర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.













చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### పొలిటికల్ బఫూన్!

# ఐదేళ్ల కన్నీటి వెతలకు చెల్లు..

# అదీ సీబీఎన్ మార్క్!

నీరుకొండ ప్రసాద్

## మాటకు మాట



వైసీపీ క్యాడర్ బలంగా కనిపించటంతో చంద్రబాబులో భయం మొదలైంది. ఎమ్మెల్సీ పోటీనుంచి అందుకే విరమించుకుంది: వైఎస్ జగన్



# రోగం.. ముదిరింది!!

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వ పాలకుడు జగన్‌రెడ్డికి పైత్యరోగం ముదిరిపోయింది. ఎన్డీయే సర్కారు రెండు నెలల పాలనతో ప్రజలకు దగ్గరవ్వడంతో జీర్ణించుకోలేకపోతున్న జగన్‌రెడ్డి -పదేపదే అదేపనిగా విషాన్ని కక్కుతూనే ఉన్నాడు. నీలిమీడియా 'సాక్షి'గా కపట కథనాలను ప్రచారం చేస్తూ.. అప్రతిహతంగా సాగుతోన్న కూటమి పాలనపై అక్కసు వెళ్లగక్కుతున్నాడు. కొత్త సర్కారు గద్దెనెక్కి రెండు నెలల కాకమునుపే.. ఐదేళ్ల తన పాలనా వైఫల్యాలను అంటగట్టేందుకు శతవిధాలా ప్రయత్నం చేస్తుండటం విడ్డూరం. ఐదేళ్ల జగన్ జమానాలో కునారిల్లిన వైద్యరంగ వైఫల్యాలను -కూటమికి అంటగట్టేందుకు చేస్తోన్న కపట విన్యాసాలు చూస్తుంటే.. జగన్ పైత్య ప్రకోపం ఏస్థాయికి చేరిందో అర్థం కాకపోదు. తాను తప్పు చేసి.. పక్కనోళ్లమీద నెట్టేసి, తనంతటివాడు లేడని డాంబికాలు పలికే దౌర్భాగ్య వ్యక్తిత్వానికి నిలువెత్తు రూపం వైఎస్ జగనే. ఆ గుణమే ఆయన్ను సీఎం పదవి నుంచి కిందకు లాగేసింది. అసమర్థ, అవినీతి పాలనతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోందనే విషయం పసిగట్టి.. తన పార్టీ నాయకులనే బలిచేయడానికి ప్రయత్నించిన జగనే.. చివరకు గోతిలోపడ్డాడు. భారీ పరాభవానికి ఏమాత్రం పశ్చాత్తాపం ప్రదర్శించని జగన్.. ఇప్పుడు కూటమి సర్కారుపై అక్కసుతో రగిలిపోతున్నాడు. అందులో భాగమే -విషపత్రిక నీలి సాక్షిలో కపట కథనాలు. వాస్తవాలను వక్రీకరించి -వైద్యరంగాన్ని ప్రయివేట్‌కు కట్టబెట్టడానికి కూటమి సర్కారు రంగం సిద్ధం చేస్తోందంటూ పదేపదే సాక్షిలో కూస్తోన్న కారుకూతలు సిగ్గుచేటు. చేసిన పాపాలు శాపాలై.. తనవైపు ప్రమాదం ముంచుకొస్తుందని భయపడే ప్రతిసారీ -ఇలాంటి తప్పుడు ప్రచారాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టి మళ్లించడం జగన్‌కు కపటంతో పెట్టిన విద్య. వ్యవస్థ వినాశనాన్ని కోరుకుంటూ.. అందుకు తగినవిధంగా గోబెల్స్ ప్రచారానికి ఎప్పుడూ ముందుంటే జగన్ -తాజాగా వైద్యరంగంపై పడ్డాడు. ఐదేళ్ల పాలనలో కాలంలో వైద్యరంగాన్ని వెంటిలేషన్ మీదకు తీసుకొచ్చిన జగనే.. కూటమి పాలనలో సర్కారు ఆస్పత్రులు కునారిల్లుతున్నాయంటూ కథనాలు అల్లడం నిస్సిగ్గు రాజకీయమే. కూటమిని ఎదురొడ్డే తెగువ చూపించలేని జగన్.. తాను చేస్తోన్న ఆరోపణలపై అసెంబ్లీలో చర్చకు రాకుండా ముఖం చాటేస్తూనే -విషపత్రికలో విష కథనాలు ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రజలకు మరింత దగా చేస్తుండటం సహించలేని అంశమే. వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేయలేని అసమర్థ జగనే.. ఇప్పుడు జీరో వెకెన్సీ విధానానికి కూటమి తూట్లు పొడుస్తుందంటూ గగ్గోలు పెడుతున్నారు. నిర్వహణ చేతగాక సర్కారీ దవాఖానాలను గాలికొదిలేసి చోద్యం చూసిన వైసీపీ సర్కారే.. ఆ వైఫల్యాన్ని రెండు నెలల ఎన్డీయే సర్కారుపై నెట్టేస్తున్నాడు. ఆస్పత్రులను వేధించిన మందులు, సర్జికల్స్ కొరత జగన్ జమానాలోదే. చిన్నపాటి మందు కోసం చీటీ పట్టుకుని బయటకు పరిగులు పెట్టిన దృశ్యాల నుంచి.. డ్యూటీలకు ఎవరు వస్తున్నారో ఎవరు వెళ్తున్నారో తెలియని పరిస్థితి వరకూ -ఆస్పత్రుల్లో కనిపించిన దృశ్యాలు జగన్ ఏలుబడిలోనే. రోగుల బంధువులే అటెండర్ అవతారం ఎత్తాల్సిన పరిస్థితులు.. ఒకే బెడ్డుమీద ఇద్దరు కాన్పు తల్లులు కాలం వెళ్లదీయాల్సిన దౌర్భాగ్య దుస్థితులు.. ఇవన్నీ జగన్ జమానాలో నడిచిన చరిత్రే. తన ఐదేళ్ల పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చి.. ఆ దౌర్భాగ్య పాలనా దరిద్రాన్ని కూటమికి అంటగట్టేందుకు జగన్ వేస్తోన్న కుప్పిగంతులు ప్రజలు గమనించనివేం కాదు. రెండు నెలల్లోనే వైద్యరంగాన్ని ఉద్దేశ పూర్వకంగా అధ్వాన్న స్థితికి తెచ్చారంటూ కూస్తున్న కారుకూతల్లోనే -వైసీపీ తన విధ్వంసక ఆలోచనా విధానాన్ని బయటపెట్టుకుంటుంది.

కోమాలోకి వెళ్లిన రోగుల పరిస్థితేంటని అడిగితే కొన్నిరోజులు గడిస్తేగానీ చెప్పలేమంటారు వైద్యులు దీనంగా. ఇప్పుడు రాష్ట్ర వైద్యారోగ్య రంగానిదీ అదే పరిస్థితి! జగన్ మార్క్ కనికట్టు కేటాయింపులు.. కనిపించని వైద్యులు.. అరకొరగా ఔషధాలు.. దైవాధీనంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు.. ప్రకటనలే తప్ప పునాదిపడని హెల్త్ హబ్బులు... అసంపూర్తిగా నాడు-నేడు పనులు... ప్రైవేటు ఆస్పత్రుల దయాదాక్షిణ్యాలపై ఆరోగ్యశ్రీ సేవలు... వెరసి వెంటిలేటర్‌పైవున్న వైద్యరంగాన్ని కూటమికి అప్పగించాడు దుర్మార్గ పాలకుడు జగన్. గద్దె దిగే సమయానికి ఆర్థికరంగ ఖజానాను ఖాళీ చేసినట్టే.. వైద్యరంగాన్నీ ఎంత భ్రష్టుపట్టించాలో అంతా పట్టించాడు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే చంద్రబాబు సర్కారు -సర్కారీ వైద్యాన్ని చేతనావస్థకు తెచ్చే ప్రయత్నాలకు అడ్డంపడుతున్నాడు జగన్.

- అక్కసు పైత్యంతో రగిలిపోతున్న జగన్
- రోత రాతలతో కూటమి సర్కారుపై విషం
- వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించింది వైసీపీనే..
- ఆ వైఫల్యాలను కూటమికి అంటగట్టే వైనం
- విషపత్రిక సాక్షిలో సర్కారుపై కట్టుకథలు
- వాస్తవాలను వక్రీకరిస్తూ 'ప్రయివేట్' కథనాలు
- ఖాళీల భర్తీని గాలికొదిలేసింది జగన్ సర్కారే
- నిర్వహణా వైఫల్యాలూ జగన్ జమానాలోనే...
- ఈ ధోరణి ప్రమాదమేనంటున్న రాష్ట్ర ప్రజలు
- నీలివార్తలను అసహ్యించుకుంటున్న వైనం



గుమ్మడికాయ దొంగెవరంటే భుజాలు తడుముకున్నట్టుంది జగన్మోహన్ రెడ్డి తీరు. ప్రజారోగ్యమే పరమావధి, ఏపీ వైద్య విధానం దేశానికే ఆదర్శమని ఐదేళ్లూ మాటల కోటలు దాటించిన జగన్.. వైద్యరంగంలో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అవినీతి పత్రిక సాక్షిలో పచ్చి అబద్ధపు రాతలతో వాస్తవాలను వక్రీకరిస్తున్నాడు. వైసీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేసినా జగన్‌రెడ్డికి ఇంకా సిగ్గురాలేదనడానికి ఈ నీచపు రాతలు, విష ప్రచారాలే నిదర్శనం. చంద్రబాబు హయాంలో 2017-18లో నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్ ప్రకారం వైద్యరంగం అభివృద్ధిలో మన రాష్ట్రానికి 4వ స్థానం దక్కితే, అసమర్థ విధానాలతో దాన్ని 10వ స్థానానికి దిగజార్చిన జగన్‌రెడ్డికి విమర్శలు చేసే నైతిక హక్కు లేదు. వాస్తవానికి -రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్వహించేందుకు గుజరాత్ మోడల్‌ను అధ్యయనం చేయమని కేబినెట్ భేటీలో చంద్రబాబు సూచిస్తే.. అదేదో నేరమన్నట్టు మొత్తం వైద్యరంగాన్నే ప్రైవేటుపరం చేయబోతున్నట్టు విష ప్రచారం చేయడం జగన్ తీరు రాజకీయమే. ప్రతిపక్ష హోదా ఎలాగూ లేదు.... కనీసం మాజీ ముఖ్యమంత్రిగానైనా హుందా రాజకీయాలు నెరపాల్సిన జగన్.. ప్రజా సమస్యలను గాలికొదిలేసి ప్రత్యర్థులపై బురదజల్లడమే అజెండాగా పెట్టుకున్న రోగం అంతకంతకూ ముదిరిపోతుంది.

## వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించింది నువ్వేగా..

రాష్ట్ర వైద్యరంగం జగన్మోహన్ రెడ్డి పాలనలోనే పూర్తిగా భ్రష్టుపట్టింది. పేదలకు వైద్యం భారమైంది. ప్రయివేట్ ఆస్పత్రులకు వేలకోట్ల బకాయిలు పెట్టి.. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీ చేసింది. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కరవై నరకకూపాలను తలపించాయి. ప్రభుత్వాసుత్రుల అభివృద్ధికి, గ్రామీణ వైద్యానికి 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన రూ.514 కోట్ల నిధులు దారి మళ్లించింది జగన్ సర్కారే. జగన్‌రెడ్డి ప్రచారపిచ్చితో కేంద్ర ప్రాయోజిత పథకాలపై కేంద్రం లోగో, ప్రధాని ఫొటో వేయకపోవడంతో వైద్య ఆరోగ్యశాఖకు రూ.1500 కోట్ల నిధుల రాకకు గండిపడింది. ప్రభుత్వాసుపత్రులను నిధుల కొరత వెంటాడింది. ఆస్పత్రుల్లో ఎడతెరిపిలేని కరెంటు కోతలతో సెల్‌ఫోన్, టార్చ్‌లైట్ల వెలుతురులో సర్జరీలు చేయాల్సిన దారుణ పరిస్థితులు జగన్ జమానాలోవే. కాన్పుల వార్డుల్లోనైతే ఒక్క బెడ్‌పై ఇద్దరేసి బాలింతలు చంటిపిల్లలతో సర్దుకోవాల్సిన దుస్థితి. బోధనాస్పత్రుల్లో మెరుగైన వైద్యం కల్లగా మారింది. టీడీపీ హయాంలో పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో సూపర్ స్పెషాలిటీ అస్పత్రుల మాదిరి పనిచేసిన పీహెచ్‌సీలు జగన్‌రెడ్డి అసమర్థతతో నిర్వీర్యమైపోయాయి. ప్రసవాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, టీకా పంపిణీ, రక్తపరీక్షలు అటుంచి కనీసం జ్వరం బిళ్లలు కూడా పీహెచ్‌సీల్లో దొరకని దుస్థితి జగన్ ఏలుబడిలోనే చూడాల్సి వచ్చింది. అంబులెన్స్‌ల అధ్వాన్న నిర్వహణతో పేదలు బలైయ్యారు. సకాలంలో అంబులెన్స్‌రాక బిడ్డల మృతదేహాలను భుజాలపై మోసుకెళ్లాల్సిన హృదయ విదారక ఘటనలు జగన్‌రెడ్డి పాలనలో కోకొల్లలు. జగన్‌రెడ్డి అర్భాటంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ .. కేవలం పబ్లిసిటీ స్టంట్‌గానే మిగిలిపోయింది. పథకంలో భాగంగా బీపీ, షుగర్, జ్వరంవంటి వాటికి మందులిచ్చేసి చేతులు దులుపుకున్నారు. సంతలో సరుకుల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్ల అమ్మకం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు జగన్‌రెడ్డి వైద్యవిద్యను దూరం చేశాడు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో డ్రామాలాడాడు. చంద్రబాబు సీఎంఆర్‌ఎఫ్‌కు రూ.1523 కోట్లు ఇవ్వగా జగన్‌రెడ్డి పథకాన్ని కోమాలోకి నెట్టేశాడు.

ఉన్నత వైద్యం కోసం రాష్ట్రవాసులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి లేకుండా హెల్త్ హబ్‌లు ఏర్పాటు చేస్తానన్న జగన్ -తరువాత ఆ ఊసే మర్చిపోయాడు. వైకాపా వేధింపుల పాలనచూసి బెంబేలెత్తిన పారిశ్రామికవేత్తలు.. 2021 నుంచీ ఎన్నిసార్లు టెండర్లు పిలిచినా హెల్త్ హబ్‌ల ఏర్పాటుకు ముందుకు రాలేదు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్టు.. ప్రభుత్వాస్పత్రులను కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయికి తెస్తానన్న మాట ఐదేళ్లలో నెరవేరలేదు. 3వేల ఉప ఆరోగ్య కేంద్రాల నిర్మాణం కొలిక్కిరాక.. అద్దె భవనాల వద్దే అవి ఆగిపోయాయి. చిన్న పిల్లల ఆస్పత్రుల ఏర్పాటు కాగితాలకే పరిమితమైతే.. అసమర్థ విధానాలతో మెడికల్ కళాశాలల్లో సీట్ల అనుమతులు అడుక్కుని జాతీయ ఆరోగ్య మిషన్ చేత ఛీ కొట్టించుకున్న ప్రతిష్ఠా జగన్ సర్కారుదే. పదిహేడు మెడికల్ కాలేజీలు తెచ్చేశామంటూ పదేపదే బాకాలూదిన వైసీపీ.. ఐదు కాలేజీలను కూడా సంపూర్ణంగా అందుబాటులోకి తేలేకపోయారు. పైపెచ్చు -ఆ కాలేజీల్లో 50 సీట్ల అమ్మకాలకు పెట్టి.. కాల్చిన గుడ్డను కూటమి నెత్తిన వేసేందుకు జగన్ చేస్తోన్న కుటిల యత్నాలు ప్రజలు గమనిస్తున్నారు. అన్ని వైఫల్యాలతో వైద్యరంగాన్ని భ్రష్టుపట్టించిన జగనే.. ముదిరిపోయిన పైత్యరోగంతో ప్రజా ప్రభుత్వంపై నిందలు వేయడం వైసీపీ దౌర్భాగ్య రాజకీయాలకు పరాకాష్ట. ముదిరిన పైత్య రోగానికి ఏదైనా సర్కారీ దవాఖానాలో చికిత్స చేయించకపోతే.. జగన్ అక్కసు వ్యవహారం మరో వినాశనానికి దారి తీసినా తీయొచ్చన్నది ప్రజల మాట.



జగన్ జమానాలో గిరిజనులకు అందిన వైద్యమిదీ.
డోలీ కట్టుకుని కిలోమీటర్ల దూరం వెళ్లేవరకూ ప్రాణాలతో ఉంటే ఉన్నట్టు. లేదంటే లేనట్టు.

# టీడీపీ నేత దారుణహత్య

- కర్నూలు జిల్లా హొసూరులో వైసీపీ మూకల దారుణం
- కళ్లలో కారం చల్లి గొడ్డళ్లతో నరికి చంపేశారు





పత్తికొండ: కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూరులో టీడీపీ నేత వాకిటి శ్రీనివాసులు (45) దారుణహత్యకు గురయ్యారు. బుధవారం తెల్లవారుజామున శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్లగా దుండగులు ఆయన కళ్లలో కారం చల్లి గొడ్డళ్లతో నరికి దారుణంగా హతమార్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఘటనా స్థలికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ జయన్న ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. హత్య ఘటనకు దారితీసిన పరిస్థితులపై డీఎస్పీతో మాట్లాడారు. నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేకు శ్రీనివాసులు ప్రధాన అనుచరుడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వైకాపాకు చెందిన వారే హతమార్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అన్ని కోణాల్లో విచారణ: ఎస్పీ

పత్తికొండ మండలం హొసూరులో జరిగిన టీడీపీ నేత శ్రీనివాసులు హత్య కేసులో ఇప్పటికే ఆధారాలు సేకరించామని కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన.. స్థానిక పోలీసులు సహా గ్రామస్థులతో మాట్లాడారు. సాయంత్రంలోపు నిందితులను పట్టుకుంటామన్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సాయంతో మరిన్ని ఆధారాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. శ్రీనివాసులు తలపై వెనుక నుంచి గొడ్డలితో నరికినట్లు గుర్తించామన్నారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని.. నిందితుల కోసం వేట కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

### కేసును త్వరగా ఛేదిస్తాం: డీఎస్పీ

శ్రీనివాసులు హత్య కేసును త్వరగా ఛేదిస్తామని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ద్వారా కేసును కొలిక్కి తెస్తామన్నారు. శ్రీనివాసులుకు గ్రామంలో ఎవరితో ఎలాంటి గొడవలు లేవని చెప్పారు. హత్య జరిగిన ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో బీర్ సీసాలు గుర్తించినట్లు తెలిపారు. తల వెనుక భాగంలో మారణాయుధాలతో బలంగా దాడి చేసి చంపారని డీఎస్పీ వివరించారు.

## సహనాన్ని చేతకానితనంగా భావించొద్దు

- వైసీపీకి మంత్రి లోకేష్ హెచ్చరిక
- టీడీపీ నేత శ్రీనివాసులు హత్యకు ఖండన

అమరావతి(చైతన్యరథం): టీడీపీ శ్రేణుల సహనాన్ని చేతకాని తనంగా భావించవద్దని వైసీపీ మూకలను రాష్ట్ర విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూరులో టీడీపీ నేత వాకిటి శ్రీనివాసులును వైసీపీ మూకలు దారుణంగా హత్య చేయడాన్ని మంత్రి లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో టీడీపీ తరఫున కీలకంగా పని చేశాడనేకక్షతో శ్రీనివాసులు కళ్లల్లోకి కారం కొట్టి కిరాతకంగా హతమార్చార న్నారు. ప్రజాక్షేత్రంలో తిరస్కారానికి గురైనప్పటికీ జగన్ అండ్ కో తమ పాత పంథా మార్చుకోకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతున్నారని లోకేష్ మండిపడ్డారు. తెలుగుదేశం శ్రేణుల సహనాన్ని చేతగానితనంగా భావిస్తూ, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై ప్రజాప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టంచేశారు.వైసీపీ మూకల చేతిలో బలైన శ్రీనివాసులు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు.



## నిందితుల కోసం ప్రత్యేక బృందాలు

- హోంమంత్రి అనిత

విశాఖపట్నం:కర్నూలు జిల్లాలో టీడీపీనేత శ్రీనివాసులు హత్యపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. బుధవారం విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆ హత్యపై కర్నూలు ఎస్పీతో ఫోన్లో మాట్లాడానని, నిందితుల్ని పట్టుకుని చట్ట ప్రకారం శిక్షిస్తామని చెప్పారు. నిందితులకోసం గాలింపు చర్యలు చేపట్టామని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని హోం మంత్రి అనిత తెలిపారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు నాలుగు రాజకీయ హత్యలు జరిగా యని,అందులో ముగ్గురు తెలుగుదేశం పార్టీ నేతలు హత్యకు గురయ్యారన్నారు. తాజాగా టీడీపీకి చెందిన నాయకుడు హత్యకు గుర య్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క వైసీపీ నాయకులను చంపేస్తున్నారని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తప్పుబట్టారు. వైసీపీ నాయకులు కావాలనే రాష్ట్రంలో లాండ్‌ఆర్డర్ సరిగాలేదని క్రియేట్ చేస్తున్నారని విమర్శించారు. హత్యచేసిన నిందితులను ఎట్టి పరిస్థితిలో వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎంతోమంది త్యాగాలు,పోరాటాలు ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని.. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపైన ఉందన్నారు.



## హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

అమరావతి(చైతన్యరథం): కర్నూలుజిల్లాలో టీడీపీ నేత శ్రీనివాసులు హత్యను పార్టీ ఏపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. పత్తికొండ నియోజకవర్గం హొసూరులో టీడీపీ పెద్ద మెజారిటీ రావడంలో శ్రీనివాసులుది కీలకపాత్ర అని పేర్కొన్నారు. దీంతో ఆయనపై కక్ష పెంచుకున్న వైసీపీ నేతలు బుధవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన సమయంలో కళ్లలో కారం చల్లి అత్యంత కిరాతకంగా హత్య చేశారని మండి పడ్డారు. హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.



# హత్యారాజకీయాలు వైసీపీ నైజం

- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- శ్రీను కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుంది
- టీడీపీ నేత శ్రీను హత్యకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఖండన



అమరావతి(చైతన్యరథం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శవరాజకీయాలకు పెట్టింది పేరని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూరులో టీడీపీ నాయకుడు శ్రీనివాసులును వైసీపీ మూకలు దారుణంగా హత్య చేశాయన్నారు. ఈ హత్యను మంత్రి తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన తర్వాత హత్యారాజకీయాలతో తమ పార్టీని నిలబెట్టుకోవాలని జగన్మోహన్ రెడ్డి అండ్ గ్యాంగ్ ప్రయత్నాలు చేస్తోందన్నారు. రాజకీయ హత్యలు చేస్తున్నారు అని ఊరూరా తిరిగి ఏడ్పి గగ్గోలు పెడుతున్న జగన్మోహన్ రెడ్డి ఈ హత్యకు సంబంధించి ఏ సమాధానం చెబుతాడని మంత్రి ప్రశ్నించారు. టీడీపీ నేతలను వైసీపీ నాయకులు హత్య చేస్తుంటే, తిరిగి ఆ రక్తపు మరకలను టీడీపీ అంటగట్టేందుకు జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడని విమర్శించారు. అధికారం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ శ్రేణులు ఆ బాధను దిగమింగలేక టీడీపీ శ్రేణులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. శ్రీను కుటుంబానికి తెలుగుదేశంపార్టీ, ప్రభుత్వం అండగా నిలబడుతుంది. హంతకులు, నిందితులు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు. హత్య చేసిన వారిని, దాని వెనుక ఉన్నవారిని చట్టప్రకారం అతి త్వరలో శిక్షిస్తాం, హత్యలతో ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టాలనే జగన్ ప్రయత్నాలకు త్వరలోనే తెరపడుతుందని మంత్రి జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# 16 నుంచి అర్జీల స్వీకరణ షెడ్యూల్ ప్రకటన

## సీఎంతో పాటు పాల్గొననున్న మంత్రులు, నాయకుల వివరాలు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలనుసారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి ప్రతిరోజు రాష్ట్ర మంత్రులు, జాతీయ నాయకులు అర్జీలు స్వీకరిస్తున్నారు.
తెలుగుదేశంపార్టీ శ్రేణులకు, నాయకులకు అందుబాటులో ఉంటున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు, నాయకులు అందుబాటులో ఉండనున్నారు. ఇందుకు సంబంధించి పార్టీ కార్యాలయం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. 16న సీఎం చంద్రబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, 17న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, 19న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభం పాటి రామ్మోహన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, 20న మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, 21న మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్, 22న మంత్రి ఎస్.సవిత, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, 23న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీని వాస్, మంత్రి పయ్యావుల కేశవ్, 24న టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, 26న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి, 27న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్‌రెడ్డి, 28న మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, 29న మంత్రి వాసంశెట్టి సుభాష్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని రామారావు, 30న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి టి.జి.భరత్, 31న టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అర్జీలు స్వీకరించనున్నారు.

# స్టోన్ క్రషర్ యజమానిపై విడదల రజిని దందా

- బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు చేసింది
- నాటి విజిలెన్స్ ఎస్పీ జాషువాను పంపి భయపెట్టారు
- క్రషర్‌లో అవకతవకలంటూ రూ.50 కోట్లు అడిగారు
- చర్యలు తీసుకుని డబ్బు ఇప్పించాలని బాధితుడి వేడుకోలు
- ప్రజావినతుల కార్యక్రమంలో మంత్రి పార్థసారథికి ఫిర్యాదు



మంగళగిరి(చైతన్యరథం): మాజీ మంత్రి విడదల రజిని దందాలు ఒక్కొక్కటి బయట పడుతున్నాయి. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో బుధవారం ఆమె దోపిడీపై బాధితుడు నల్లపనేని చలపతిరావు ఫిర్యాదుచేశాడు. పల్నాడు జిల్లా యడ్లపాడులో శ్రీ లక్ష్మీ బాలాజీ పేరుతో స్టోన్ క్రషర్ నడుపుతున్నామని.. అందులో నంబూరి శ్రీనివాసరావు,కట్టా శ్రీనివాసరావు, రావిపాటి వేణు గోపాలకృష్ణ భాగస్తులుగా ఉన్నారని తెలిపారు. 2020 సెప్టెంబరు 4న విడదల రజిని పీఏ దొడ్డా రామకృష్ణ తమ క్రషర్ వద్దకు వచ్చి మిమ్మల్ని రజిని పిలిచారని చెప్పడంతో వెళ్లి కలిసినట్లు చెప్పారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఎందుకు కలవలేదని..వ్యాపారం చేసుకొనేవారు ఎమ్మెల్యేకు డబ్బులు ఇవ్వాలి కదా? మా పీఏను కలిసి ఆయన చెప్పిన విధంగా చేయాలని తెలిపారన్నారు. ఆమె పీఏను కలిస్తే ఎమ్మెల్యేకు రూ.5కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. అసలే కరోనా కారణంగా వ్యాపారం లేదని ఇచ్చుకోలేమని చెప్పగా వ్యాపారం ఎలా చేస్తారో చూస్తామంటూ విజిలెన్స్ ఎస్పీ జాషువా, అధికారులను పంపి భయపెట్టారని వివరించారు. ఏ రకమైన నోటీసులు లేకుండా క్రషర్‌ను సందర్శించి అవకతవకలు జరిగా యని చెప్పి రూ.50 కోట్లు కట్టాలని భయపెట్టారని తెలిపారు. తాము చేసేది లేక తిరిగి విడదల రజిని దగ్గరకు వెళితే గడువు పెట్టి తమ దగ్గర నుంచి రూ.2.20కోట్లు వసూలు చేసిందని వెల్లడించారు. ఈ దోపిడీకి పాల్పడిన విడదల రజిని, నాటి విజిలెన్స్ ఎస్పీ జాషువా, విడదల గోపి, రజిని పీఏ రామకృష్ణలపై చర్యలుతీసుకుని తమకు డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయంచేయాలని గ్రీవెన్స్‌లో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నేత స్వామి దాసుకు విన్నవించుకున్నారు.

## పెద్దిరెడ్డి అనుచరుడి భార్య అవినీతిపై ఫిర్యాదు

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడైన భాస్కర్ రెడ్డి భార్య గత నాలుగేళ్లుగా జిల్లాకు పీడీగా ఎవరిని రానివ్వకుండా ఎఫ్ఏసీగా ఉంటూ టీడీపీ చెందిన వారి బిల్లులు ఆపేస్తూ... ఉద్యోగస్తులు కమ్మవారైతే సస్పెండ్ చేస్తున్నారని విజిలెన్స్ విచారణ చేయిస్తే ఆమె అక్రమాలు బయటపడతాయని బాధితురాలు డి.ప్రతిమ ఫిర్యాదు చేశారు. ప్రొటెక్షన్ ఆఫీసర్‌కు ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి అక్రమంగా తొలగించిన తన ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరారు. ఆమెపై అవినీతిని ప్రశ్నించి పేపర్‌లో వేయించినందుకు పరువునష్టం దావా వేయించి రూ.2 కోట్లు కట్టాలని అంటున్నారని వాపోయింది.

## ఎస్ఐ నుంచి ప్రాణహాని ఉంది

మొండితోక అరుణ్‌కుమార్ అనుచరుడు కొటెరు ముత్తారెడ్డి, వీరులపాడు ఎస్సై నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణ హాని ఉందని వారి నుంచి రక్షించాలని ఎన్టీఆర్ జిల్లా పెద్దాపురం గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తుడు నిప్పులపల్లి కోటేశ్వరరావు వేడుకున్నాడు. తమను ఊరి నుంచి వెలివేసి ఊరిలోకి వస్తే కొడుతున్నారని వాపోయారు.అమ్మకు ప్రభుత్వం నుంచి వస్తున్న వితంతు పింఛన్, రేషన్ బియ్యం, తన అన్నకు వచ్చే చర్మకారుల పింఛన్‌ను అవేదన వ్యక్తం చేశాడు. తమను చంపి సాక్ష్యాలు కూడా లేకుండా చేస్తామని ముత్తారెడ్డి, ఎస్సైలు బెదిరిస్తున్నారని తెలిపాడు. ముత్తారెడ్డి వద్ద చేసిన పనికి జీతం అడిగి నందుకు ఇదంతా చేసినట్లు చెప్పారు. పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టడానికి వెళితే ఫిర్యాదు పేపర్లు ఎస్ఐ చించేసి తమనే బెదిరించాడని వాపోయాడు.

## టీడీపీలో చేరినందుకు భూమి కబ్జా చేశారు

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబసభ్యుల అక్రమాలు నచ్చక టీడీపీలో చేరినందుకు తన భూమిని కబ్జా చేసి తనభూమిలోకి వెళ్లనివ్వడం లేదని.. ద్వారకానాథ్ రెడ్డి కిరాయి గూండాలతో తన ఇంటిపై దాడికి వచ్చి అక్రమ కేసులు పెట్టాడని తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి కొండారెడ్డి వాపోయారు. పెద్దిరెడ్డితో ఉన్న కుమ్మరి బయన్న, తుగ్గలి నాగేంద్రలు నేడు టీడీపీలో చేరి మళ్లీ తన భూమిలోకి వెళ్లనివ్వకుండా చేస్తున్నారని వాపోయాడు.మరికొందరు పెద్దిరెడ్డి అనుచరుల బాధితులు తమ భూములు కబ్జా అయ్యాయంటూ ఫిర్యాదు చేశారు.

## ఇంటిని కబ్జా చేశారు.. విడిపించండి

విజయవాడకు చెందిన వెంకటేశ్వరమ్మ తమ ఇంటిని అక్రమంగా కబ్జా చేశారంటూ మంత్రి ముందు విలపించారు. తమ ఇంటిని కబ్జా నుంచి విడిపించాలని వేడుకున్నారు. 2016లో టీడీపీ ప్రభుత్వంలో నియమించబడిన తమను వైసీపీ ప్రభుత్వం తొలగించిందని ఎస్సీకార్పొరేషన్‌లో పని చేస్తున్న ఫెసిలిటేటర్స్ వాపోయారు. తమకు ఉద్యోగాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకున్నారు.

## ఆళ్ల నానిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నానిపై చర్యలు తీసుకోవాలంటూ ఏలూరు శాంతిపల్లికి చెందిన అవుటపల్లి నాగమణి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఆళ్ల నాని డోర్ టు డోర్ ప్రచారానికి వచ్చినప్పుడు లిఫ్ట్‌ప్రమాదం జరగ్గా..అందులో గాయపడిన తమకు రావాల్సిన ఆర్థిక సాయంను అందకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. డబ్బు అడుగుతుంటే కులం పేరుతో దూషిస్తూ బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు.కాలేజీ కోసమని ఐదేళ్లకు అద్దెకు తీసుకుని 15ఏళ్లయినా ఖాళీ చేయడంలేదని తమ బిల్డింగ్ నుంచి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీని ఖాళీచేయించి తమకు అప్పగించేలా చర్యలుతీసుకోవాలని మచిలీపట్నంకు చెందిన పద్మావతి వినతిపత్రం ఇచ్చారు.

## వైసీపీకి ఓటు వేయలేదని పింఛన్ తీసేశారు

2014లో టీడీపీ ఉన్నప్పుడు తనకు పింఛన్ ఉందని.. 2019లో వైసీపీకి ఓటు వేయనందుకు తన పింఛన్ తొలగించారని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జక్కంపూడి కాలనీ చెందిన వృద్ధురాలు వినతిపత్రం ఇచ్చింది. తనకు పింఛన్ ఇప్పించాలని కోరింది. ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలం పెదరాజుపాలెం గ్రామానికిచెందిన అట్లూరి రామకిష్టయ్య విజ్ఞప్తి చేస్తూ... గ్రామ పశు వైద్య సహాయకుడిగా అరివే ముల పంచాయతీలో పోస్టింగ్‌లో ఉన్న పందిల్ల చినయల్లయ్య ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా వైసీపీ నాయకుడిగా ప్రవర్తించి టీడీపీ నేతలను ఇబ్బంది పెట్టాడని విజిలెన్స్ విచారణ చేయాలని కోరారు.







# వైసీపీ నేతలు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ని ఎందుకు కలిశారు?

- చెప్పిన అబద్ధాలే పదేపదే చెప్పడానికి సిగ్గనిపించడం లేదా?
- జగన్ పేరు తొలగిస్తే అంబేద్కర్ విగ్రహంపై దాడి జరిగినట్లుగా ఫేక్ ప్రచారం
- తప్పుడు ప్రచారంతో ఢిల్లీ స్థాయిలో మరోసారి పరువు తీసుకున్నారు
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మండిపాటు

అమరావతి(చైతన్యరథం): వైసీపీ నేతలు ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ని ఎందుకు కలిశారు.. చెప్పిన అబద్ధాలే పదేపదే చెప్పడానికి సిగ్గనిపించడం లేదా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం అడుగుభాగాన అంబేద్కర్ పేరు కంటే జగన్ పేరు పెద్దగా ఉండడంతో అంబేద్కర్ వాదులు దాన్ని జీర్ణించుకోలేక జగన్ పేరు తొలగించారు. అంబేద్కర్ విగ్రహంపై చిన్న గీత కూడా పడలేదు. కానీ వైసీపీ నేతలు మాత్రం అంబేద్కర్ విగ్రహంపై దాడి జరిగినట్టుగా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారంతో ఢిల్లీ స్థాయిలో మరోసారి పరువు దిగజార్చుకున్నారు. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి జగన్ తన పేరు పెట్టుకున్నప్పుడు, వైసీపీ ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంని దారుణంగా హత్య చేసినపుడు వైసీపీ నేతలు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ని కలిసి ఉంటే దళిత జాతి హర్షించేది. వైసీపీ నీచ రాజకీయాలను దళిత సమాజం అసహ్యించుకుంటోంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులకు జరిగిన అన్యాయం, ద్రోహం గతంలో ఎన్నడూ జరగలేదు, ఎస్సీ కార్పొరేషన్‌ని నిర్వీర్యం చేశారు. సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు. దళితుల అసైన్డ్ భూములు లాక్కున్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలను నిర్వీర్యం చేశారు. చంద్రబాబు పాలనలోనే దళితుల అభివృద్ధి అని దళిత సమాజం గుర్తించే కూటమికి గొప్ప విజయం అందించారు. వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. వైసీపీ నేతలు ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలని ఒక ప్రకటనలో మంత్రి డోలా హితవు పలికారు.



చైతన్యరథం







# హర్ ఘర్ తిరంగా జాతీయ సమైక్యతను చాటిచెబుతుంది

- ఎంపి కేశినేని శివనాథ్
- దూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ
- జాతీయ జెండా చేతబూని నడిచిన ఎంపి
- ర్యాలీలో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి
- వేలాదిగా హాజరైన విద్యార్థులు, నగరవాసులు
- లేబర్ కాలనీ మైదానంలో ప్రారంభం.. పంజా సెంటర్‌లో ముగింపు
- పశ్చిమ నియోజవర్గంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విజయవాడ, చైతన్యరథం: దేశ ప్రజల్లో జాతీయ సమైక్యత, జాతీయ భావం, దేశభక్తి పెంపొందేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. దూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 3,303 అడుగుల భారీ తిరంగా జెండా ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి పాల్గొన్నారు.

ఈ ర్యాలీ లేబర్ కాలనీ గ్రౌండ్ నుంచి ప్రారంభమై సితార సెంటర్, చిట్టినగర్, కె.బి.ఎన్ కాలేజీ మీదుగా పంజా సెంటర్ వరకు సాగింది. ముందుగా ఎంపి లేబర్ కాలనీ గ్రౌండ్‌లో విద్యార్థులు పట్టుకున్న భారీ జెండాను పరిశీలించారు. అనంతరం ర్యాలీ ముందు జాతీయ జెండా చేతబూని ర్యాలీని ముందుకు నడిపించారు.

పంజా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడారు. దేశ పార్లమెంటు సభ్యుడిగా మీ అందరితో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కులాలు, మతాలకు అతీతంగా వుండే పశ్చిమ నియోజవకర్గంలో దేశ సమైక్యతను పెంచే విధంగా జరిగిన ఈ ర్యాలీ స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలు అర్పించిన వీరుల స్ఫూర్తిని నేటి తరానికి అందించిందన్నారు.

2022లో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్ ఘర్ తిరంగ కార్యక్రమానికి పిలుపు నిచ్చారన్నారు. ప్రధానమంత్రి మోదీ పిలుపుతో ప్రతి ఇంట జాతీయ జెండా రెపరెపలాడుతుందని, నేటి యువతరంలో జాతీయభావం బాగా పెరిగిందన్నారు.. హర్ ఘర్ తిరంగ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం దేశభక్తిని పెంపొందించడమే కాకుండా, స్వాతంత్ర్యోద్యమ చరిత్ర ఈ తరానికి చాటి చెప్పటంతో పాటు స్వాతంత్ర్య సమరవీరుల పోరాట స్ఫూర్తిని అందిస్తుందన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి భారతదేశ ప్రజలందరూ గర్వపడేలా రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండాకు రూపకల్పన చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య ఉమ్మడి కృష్ణా జిల్లా ముద్దుబిడ్డ కావటం మనకు ఎంతో గర్వకారణమన్నారు. నాడు పింగళి వెంకయ్య రూపొందించిన జెండా భారతదేశానికి ఒక ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని జాతీయ పతాకంగా ప్రకటించింది విజయవాడలోనే అని గుర్తు చేసి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థుల్లో ఉత్సాహన్ని నింపారు.

## ప్రతి ఇంటిపైనా త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి: ఎమ్మెల్యే సుజనా చౌదరి

ప్రధాని, సీఎం ఆదేశాలతో హర్ ఘర్ తిరంగా యాత్రలు రాష్ట్రం మొత్తం జరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. రేపు ప్రతి ఇంటిపైనా త్రివర్ణ పతాకం రెపరెప లాడించాలన్నారు. నేటి తరానికి గత స్వాతంత్ర్య పోరాటం, త్యాగధనుల చరిత్ర తెలియాల్సి ఉందన్నారు. మన జాతీయ జెండాను మన కృష్ణా జిల్లా వాసి పింగళి వెంకయ్య రూపొందించారని తెలిపారు. భారతదేశంలో భిన్న మతాలు, భిన్న కులాలు ఉన్నప్పటికీ అందరం భారతీయులమేనని అన్నారు.

2014లో రాష్ట్ర విభజన జరగడంతో నూతన ఏపీ ఏర్పడిందన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సంప్రదింపులు చేయకుండా విభజన చేసిందన్నారు. తర్వాత మోదీ అధికారంలోకి వచ్చాక విభజన చట్టంలోని అంశాలను అమలు చేశారని తెలిపారు. అదనంగా కూడా కొన్ని ప్రాజెక్టులు, సంస్థలను ఏపికీ ఇచ్చారన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రాన్ని నాశనం చేసిందని విమర్శించారు. కోస్టల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రతి వ్యక్తికీ తలసరి ఆదాయం పెంచే విధంగా కార్యాచరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఏపీకి అవసరమైన వనరులను తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామన్నారు. రేపటి నుంచి ప్రతిరోజూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఒక ప్రజాప్రతినిధి అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కారం చూపుతామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్‌తో పాటు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎమ్.ఎస్ బేగ్, గన్నే ప్రసాద్, మాదిగాని గురునాథం, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మహ్మద్ ఫతాఉల్లాహ్, షేక్ ఆషా, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గద్దం రవి, దూండీ గణేష్ సేవా సమితి నిర్వాహకులు దర్శి సుబ్బారావు, కొత్త ముక్తేశ్వరరావు, కె.డి శ్రీను ఇత్తడి దార్లెస్, పేరాబత్తుల రమణ, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు నడిచారు. వీరి వెనుక వివిధ విద్యా సంస్థల నుంచి తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులు 3,303 అడుగుల భారీ జెండాను చేతబూని వందేమాతరం అంటూ నడిచారు.



# శ్మశానాల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

- క్రైస్తవుల సమాధుల తోటను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట, చైతన్యరథం: మరణించిన వారిని గౌరవించుకోవడం మన సాంప్రదాయమని, అలాంటి ప్రాంతంలో సమస్యలు రాజ్యమేలితే ఉపేక్షించబోనని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని క్రైస్తవుల సమాధుల తోటను బుధవారం ఎమ్మెల్యే చదలవాడ పరిశీలించారు. మనిషి ఎంత సంపాదించినా, ఎంత ఎదిగినా చివరకు చేరేది శ్మశానానికేనని, అటువంటి ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. అధికారులను వెంట బెట్టుకుని వెళ్లి అక్కడి పరిస్థితుల్ని తెలుసుకున్నారు. చివరి మజిలీ సంతోషంగా సాగినపుడే ఆ కుటుంబాలకు మనశ్శాంతి ఉంటుందన్నారు. సదుపాయాల కల్పన విషయంలో ఎలాంటి జాప్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. శ్మశానవాటికలకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన పరిస్థితి కల్పించాలన్నారు. గతంలో సమాధుల తోటలకు ప్రహరీలు నిర్మించి, ఆస్తుల్ని కాపాడేందుకు చంద్రబాబు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అలాంటి ఆస్తుల్ని కూడా కబ్జా చేస్తున్నారని ఎమ్మెల్యే చదలవాడ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, టీడీపీ నాయకులు కొట్ట కిరణ్, పెరికల రాయప్ప, క్రాంతి, బంగారం తదితరులు పాల్గొన్నారు.

# శవరాజకీయం వైసీపీ నైజం

- టీడీపీ నేత శ్రీను హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం..
- టీడీపీ నేతలపై వైసీపీ గుండాలు చేస్తున్న దాడులపై విచారణ జరిపించాలి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



విజయవాడ, చైతన్యరథం: కర్నూలు జిల్లా పత్తికొండ నియోజవర్గంలో టీడీపీ నాయకుడు శ్రీనును వైసీపీ గూండాలు అతి కిరాతకంగా చంపటాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు . విజయవాడలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ తరఫున కీలకంగా పని చేశారని, అందుకే కక్షతో శ్రీనివాసులు కళ్ళల్లో కారం చల్లి హత్య చేశారని మండిపడ్డారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ శవ రాజకీయాలకు పెట్టింది పేరని పేర్కొన్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత హత్యా రాజకీయాలతో పార్టీని నిలబెట్టుకోవాలని జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ ప్రయత్నాలు చేస్తోందని ఆయన విమర్శించారు. శ్రీనును వైసీపీ నాయకులు అత్యంత కిరాతకంగా చంపారన్నారు. వైసీపీ గూండాలు రాజకీయ హత్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ రెడ్డి ఈ హత్యపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు టీడీపీ నేతలను హత్య చేస్తుంటే, తిరిగి ఆ రక్తపు మరకలను టీడీపీకి అంటగట్టేందుకు జగన్ అబద్దాలు చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. తమ పార్టీ శ్రేణులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. శ్రీను కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. హంతకులు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని ఆయన అన్నారు. టీడీపీ నేతలపై వైసీపీ గుండాలు చేసే దాడులపై డిజిపి ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ హత్యలపై విచారణ జరిపి ఈ హత్యలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఆగస్టు 15వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం హర్షణీయమని పాతర్ల అన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా వేదికను కూల్చివేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నా క్యాంటీన్లను శాశ్వతంగా మూసివేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డికే దక్కిందని విమర్శించారు. ప్రజల కోసం ప్రజాసేవ చేసే చంద్రబాబు స్వయంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా చంద్రబాబుకు జై జైలు కొడుతున్నారని ఆయన తెలిపారు.